# ఫ్రీడమ్ ఫైటర్

శ్వేతజాతి మనమాతృభూమిని ఆక్రమించి, పాలన చేస్తున్నప్పుడు, దాస్య శృంఖలలను తెంపేయాలని ప్రయత్నించినవారిని ఫ్రీడమ్ ఫైటర్స్ అనేవారు. బానిసత్వపు సంకెళ్లు గట్టివే. వాటిని పగలకొట్టలమూ తెలికగాదు. ఫ్రీడమ్ అనేది విలువైనది. అందుకొని, ఫ్రీడమ్ ఫైటర్స్‌లో చీలిక లేర్పడ్డాయి. అతివాదులూ, మితవాదులూ అని తీవ్రవాదుల్ని గదర్‌పార్టీ అన్నారు, హింసాయుత పద్ధతితోగాని స్వాతంత్ర్యం రాదు దాస్య శృంఖలలు తెగవు అని వారి వాదన. పదవీ హోదాలో వున్న శ్వేత అధికారులను చంపి, భయపెట్టి తరిమేయాలని వాదన సాయుధ విప్లవమే పరతంత్రాన్ని పారదోలుతుందని క్రియారూపంలో చూపించేవారు. రెండోవారు, పరిపాలకులతో మంచిగా మర్యాదగావుండి, తమగోడు చెప్పుకుంటూ, మెల్లిగా పదవిలోకి పోయి, తమ దేశానికిచేయగలిగిన మేలు చేయాలనీ, మెల్లిగా దాస్యశృంఖలలు తెగొట్టచ్చని వారి ఆశయం, దీనిని అహింసాయుత విప్లవం అన్నారు. తీవ్రవాదులు, మెల్లిగా చెపితే యెవరైనా వింటారా? అని విమానాలు సిగరెట్టీబాంబులటు విసిరీ, దేవీనవరాత్రిలని కాళీమాతకు తెల్లవారిని బలియిచ్చి వారితలలు గంగలో పారేసి, క్రియాశూరులైనారు కొంతమంది ఫైటర్స్.

మొత్తానికి ఫ్రీడమ్ కోసం సుమారు నూట యాభయేళ్ళు ఫైట్‌చేశారు. మొదటి పోరాటం పదునెనిమివందల యాభై యేడులో అంకురార్పణ జరిగింది దానికేదో మారు పేరు పెట్టారు తెల్లవారు సిపాయ్ మ్యూటినీ అని ఝాన్సీలక్ష్మిబాయి అంకురార్పణ చేసింది గట్టికారణమే వున్నది అంకురార్పణకి

ఎస్టేట్ అధికారికి సంతులేకపోతే దత్తుచేసుకోవీలులేదుట రాజ్యమంతా తెల్లవారికే చెందుతుందట, అది తెల్లవారి న్యాయం చట్టం లక్ష్మీబాయి భర్త పోయాక దత్తాధికారంలేదని ఆమె భూమిని తెల్లవారు హస్తగతం చేసుకోవాలని చూశారు దాంతో ఫైటింగ్ మొదలైంది.

నువ్వెవరు చట్టం చూపేందుకు? వ్యాపారం చేసుకుంటామని వచ్చిన వాడివి దురాక్రమణచేస్తున్నావు అనిధిక్కరించి పోరాటం సల్పింది ఒకనాడామే దయగవి ఆయుదాలూ ఆహారమూ అందించినామే తనదాకా వస్తేగాని ద్రోహం తెలిసి రాలేదు.

అట్లాగే యిక్కడ హీరోయిన్, పరిపాలన అంటె మొగుడు వాడుచేతగానివాడు ఉద్యోగం చేయడు డాబూదర్పంలేవు మానేజ్‌మెంటూరాదు, శాస్త్రసమ్మతంగా మొగుడంతే అట్టి వానికి పాదదాసి యేమిటీ? అని ఆనాటి నించే ఫ్రీడమ్‌కోసం పోరాటం మొదలెట్టింది హీరోయిన్ ఒక విధంగా అది జీవిత పోరాటమే.

యస్సెస్సీ కాగానే అత్తారింటికి గెంటేశారు- తల్లీదండ్రి లేరు పినతండ్రి పిన్ని, హీరోయిన్ రివల్యూషనరీ పన్లూ చూడలేకపోయారు విప్లవబీజాలునాటె దాని మాటలూన్నారు వినలేకపోయారు అరెస్ట్ చేయించేట్టున్నదే అని భయపడితోలేశారు- వారిద్దరూ మితవాదులు మతమూ మర్యాదా, సంఘభీతీ అనే పాలకులకి దాస్యంచేస్తున్నారు-

అత్తింటో అడుగు బెట్టిన యాడాదికే తల్లికా వాల్సి వచ్చింది హీరోయిన్ మొగుడికిదేవని గాబోలనుకున్నాది హీరోయిన్ పెత్తనాలూలేవు చొల్లుకబుర్లూలేవు హాసుబోకాలేదు నీలాటిరేవూలేదు నిద్రలేచింది మొదలు కొని నిద్రపోయేదాకా పనే తలపట్టి పోయింది సరసమూలేదు అలకపాన్పూలేదు, కాళ్లబేరమూలేదు సంసారమనేది జాబ్‌లాగానూ, డ్యూటీలాగానూతోచింది-

మధ్యమధ్య అత్తగారే కామెడియన్ లాగా నవ్వించేవి మామగారు రాగానే యాక్షన్‌పాకింగ చిత్రం చూస్తున్నట్టుండేది హీరోయిన్ చిత్రం చూస్తూ వినేది.

పో! బుల్లోడా! కోటాం నీవంకే చూస్తున్నది. దాని చుట్టుగుడిసెకిపో. దానికి మంచి తిండీ బట్టాలేవు. మొగుడు లేవటంలేదుట పన్లో కెళ్ళలేకపోతున్నాడట, వైద్యుని అడిగి మందు తెచ్చియిచ్చిందిట. నువ్వుపిలుస్తావేమో నని ఆశగా చూస్తున్నది పంది పిల్లనమ్మగా వచ్చింది అయిపోయిందిట చేతామంటే పన్లులేవు అని మొత్తుకుంటున్నది. ఇద్దరు ఆడకూతుళ్లని, ఆరుగురు మగ కొడుకుల్నీ కన్నాగా కనను అనలేదే, మనమల్ని మనవరాళ్ళనీ యెత్తుకుంటున్నాను. తల ముగ్గుబుట్ట అయింది, సిగ్గులేదూ? చప్పిదవడలూ, వటికేతలా. కళ్లలో కళకా, కోటాం నీకాళ్లు మర్దనా చేస్తుందిట దానిమొహానే మైనా పారేస్తే పాపమంటు కుంటుందా? బుల్లోడెదుటినించి పోయేదాకా గొంతు వాల్యూమ్ తగ్గించదు. డబ్బింగ్ స్టార్‌లాగా వుంటుంది.

మామగారి పేరు పెద్దబుల్లివాడు.

ఇరిక ఆయిల్‌బాత్ కితయారౌతుంది అత్తనారు చీరతోనే తలంటి జుట్టు నెత్తిసముడెస్తుంది. తమాషాగా ఒళ్లు శుభ్రం చేసుకుంటుంది అత్త వెంకమ్మ తలలో చెయ్యిదూర్చి చిటికె లేస్తుంది. హీరోయిన్ నాలుగోకోడలు ఇంకాయిద్దరు కోడళ్లు అత్తింటో పాదం పెట్టబోతున్నారు. వచ్చేస్తున్నారు, హీరోయిన్ అత్తగారి నెత్తిన కుంకుడు పులుసు, దానితర్వాత వేడినీళ్లూ పోస్తుంది.

యెందుకలా చిటికె తీయటం అత్తగారూ? అనడిగింది, వెర్రిమోహమా! నూనెవదిలిందాలేదా తెలుస్తుంది నూనె వదలక పోతే చిటెకలు వినవడవు. జారిపోతాయి వేళ్ళు చాలే వెళు వడవేకోడలా పొద్దెక్కింది పిల్లవాడు గుక్కబట్టియేడుస్తున్నాడు పాలవేళా వుగ్గుపెట్టాలి పిల్లలకు చద్దన్నంపెట్టాని. సీనవ్వు నిర్మాలంగానూ అని తడి చీరతోనే యింట్లోకి దారితీసింది.

కొన్నియేళ్ళలోనే యింకోఫార్సు చూసింది హీరోయిన్ అత్తగారే విదూషకుని పాత్ర తీసుకున్నది చూస్తుంటే వింటే టుంటే థ్రిల్లర్‌గా వున్నది.

శంభూ! పెద్దకొడకా? ఇల్లుపీకి పందిరేశావే నలభై యెక రాల మాగానే యెవరికీ చెప్పకుండానే అమ్మేశావూ, ఇదేం పోయేకాలంనీకు? నాజన్మచెడా! మొగుడు ముండాకొడుకుండ గానే పెద్దసుపుత్రుడు అజమయిషీచేయగలిగాడూ! అలా అంటూనే కూలబడి చీదుతూ ఒచెయ్యి నెత్తినుంచుకుని శోకాలు పెట్టింది

శంభు దేశవిముక్తికై జాతీయోద్యమంలో సభ్యుడైనాడు రుద్రాక్షలతావశం, జంధ్యం, చొక్కాధరించడు. కావి ధోవతీ అంగోస్త్రం,బిళ్ళగోచీ, గడ్డంమీసల పెంచాడు గాంధేయుడైనా, మాతృభూమి స్వేచ్ఛపొందాలని చెప్పులు గూడా వేసుకోడు మంచి దార్ఢ్యంగలవాడు అన్నిఋతువులలోనూ పాద యాత్రలు చేస్తున్నా అరికాళ్ళు నెర్రెలు విచ్చవు జాతీయోద్యమంలో భాగంగా యిద్దరు మగపిల్లలకీ ఒడుగులూ పెళ్ళిళ్లూ, యిద్ద రాడపిల్లలకి పెళ్ళిళ్లూ ముగించాడు. పిల్లలూ జాతిలోని వారేగా. అందుకని అమ్మల్సివచ్చింది, యెవరూవిరాళా నివ్వలేదు. యెడమచేతి బొటనవేలు బాగా పదునుగాపెంచాడు. దాంతోగోక్కుంటూ వుంటాడు.

అది చలిటీ వర్రి పండటంలేదమ్మా మగానిగాదు చాకిరీ మిగుల్తున్నది. పండినకొద్దిపంటా అమ్మితేశిస్తుకి సరిపోతున్నాది నాన్నే సంబంధాలు చూశాడు, మతిబోయినట్టు పెళ్ళిళ్ళు కానిచ్చేయమని వూదరపెట్టాడు మద్దెలవారూ, ఫిడేలుకామయ్యావూరికేనే మీసంబంధమే గొప్పదని అడుగుతున్నామన్నరుట. ఇచ్చేయమన్నాడు. మాకూ అలాగే ముగించేశాడుగా. నేను యిల్లుపట్టుకు నీవేలాడలేను స్వంతవ్యవసాయమూ చేయలేను వుద్యమిస్తుంటిని సంతానంపెరిగింది ఊయిల్లేం చాటతుందీ పెద్దసావడీ ధాన్యపుగదులు రెండూ వంటిల్లూ నడవా తక్కిన అనుష్ఠానులూ స్నానాలు వుమ్మడి స్థలంలోనేకానివ్వాలి. కాలం మనుషులూ మారిపోలేదూ నవ్వుతూనిలబడ్డాడు.

ఇంకా యేంచావు కబురుచల్లగా చెప్తున్నావు కొడుకా? ఇల్లుగూడా అమ్మేశావూ, అని శోకం వాల్యూమ్ పెంచింది

శంభు తన పెద్దగోరుతో గుండెలమీద గోక్కున్నాడు.

అమ్మి వేయలేదమ్మా! నీదంతా తొందర భాగాలుపంచేశాను చిన్నకళ్లు అందులో ఒకటి మెల్ల నవ్వాడు

యెంతవస్తుందిరా ఒక్కొరకి? నేనెక్కడుండాలి? అన్నది నాకళ్లం యెక్కడున్నదో యెక్కడచావాలో అని చీదింది. నువ్వు ఒక్కొక్క కొడుకుదగ్గరా ఒక్కొక్క యేడుంటావు ఇద్దరక్కయ్యలకి, వారివంతు పసుపుకుంకుమకింద యిచ్చినవి రెండేసి యెకరాలూ రిజిష్టర్ చేయించాను. నీకర్మలకు అందరం సమిష్టిగా డబ్బువేసుకుంటాము. కూలబడివున్న అత్తగారన్నది. నామొగుడు మొద్దుల్నంచేస్తావురా కొడకా సన్యాసమిప్పిస్తావా? బైరాగుల్ల కలిసిపొమ్మంటావా? అదిగూడా తేల్చెయ్ బొబ్బలాగా అరిచింది వెంకమ్మ అత్తగారు ముద్దుపేరు వెంకి.

జంధ్యం సవిరించుకుంటూ శంభువోదార్పుగా అన్నాడు అంతపని చేయలేదమ్మా! ఆయనే తేల్చేశాడు. శంకరమఠంలో వుంటాడుట వేదాధ్యయనం, కృష్ణలీలాతరంగిణీ నేర్పుతాడట, ఆశిష్యులే తమకుతోచిందిస్తారుట ఇంకా యజ్ఞయాగాదుల్లో పాల్గొంటాడుట తన చివరికాలం అలాగడుపుతాడట నువ్విచ్చిన సలహామర్యాదగా లేదుట, అని నవ్వి వెళ్ళిపోయాడు శంభు.

యెన్నికలకు నిలబడిగెలిచినట్లు ఫీలైంది మన హీరోయిన్ భూమి యెక్కడికీ పోదు ఇల్లుచాలదు. అడ్డుగోడలులేవు మంచి అవకాశం లభించింది. దాన్ని వాడుకోవాలి. చేయిజారిపోనీయరాదు మీటిరోల్ యిచ్చాడు దేవుడు జీవితమే ఒక నాటకం అనుకున్నాది.

తమ్ముడూ! పాంచీ! నీయిల్లు కూలేట్టున్నది బాగు చేయించి అందులో వుంటాము పిల్లల చదువులకని యీవూరొచ్చాము. ఆ పల్లెటూళ్లో హైస్కూలులేదు, నేను నీకు వేళ్లకి అన్నం బెట్టి పంపుతా పెద్దబావియ్యతో నీకు పడటంలేదు కడసారిబావమరిది నెలాచూసుకోవాలో పెద్దబావియ్యకు తెలియదు. వారింటిపేరే పిల్లుట్ల. పిల్లుట్లవారికి మర్యాదలూ మన్ననలూ తెలియవు భంగుభాయి బావియ్య అని హాస్యమాడుతూ చల్లగా నవ్వుతూ ఇంట్లోకి చేరింది హీరోయిన్

తమ్ముడిల్లు పెంకుటిల్లె పెద్దదే ఇళ్ళమధ్యవున్నది మంచి నీళ్లబావి కొళాయి వున్నది ఆవిధంగా హీరోయిన్ లీడింగ్ లేడీ అయింది

మొగుడుతాను మొగుడివని తెలియజేయాలని ప్రయత్నిస్తే, రివోల్ట్‌చేసి, రివల్యూషనరీలాగా లొంగదు వట్టుబడదు

మొగుడు గాంధికం వెలిగిస్తాడు నీవావుద్యోగము చేయరాదు యంగ్‌లేడీ వున్నదానితో సరిపెట్టుకోవాలి గృహిణీ! పిల్లల కూనాకూ పప్పు అన్నమూ, చల్లాచాలు, చిరుతిండీ కాఫీలూ అల వాటు చేయకు నీపుబయటికి పోరాదు అవమానింతురు

శ్వేతజాతి పాలకులు మొదటచేసిన పని భారతీయులను నిరాయుధులను చేయుట అంతకు ముందునిరాఘాటంగా ఆయుధంపట్టే వారు భారతీయులు పోనుపోను పాలకులు దోపిడీ మొదలెట్టి, ధర్మాన్ని అవమానిస్తూ భారతీయులమీద వుప్పుపన్ను వేశారు దేశవాళీ వుప్పువాడరాదు వుప్పుతయారు

చేయరాదు సీమవుప్పికొనాలి అన్నారు అలావున్నది మొగుడి దాషీకం,

ఫ్రీడమ్ లాగేస్తున్నాడు మొగుడ నిగ్రహించి ఫైటర్ యెదురుతిరిగింది పెద్దజుట్టు సింహం జూలు విదిలించినట్టు వంకీల జట్టు విదిలించింది, వెన్నంతా కప్పిందిజుట్టు.

మీరూ యిల్లరికం వచ్చినట్టే అర్థం ఇదినాతమ్ముడి యిల్లు ఇంటి అద్దె అని యింతముట్టచెపుతున్నారా నాతమ్ముడికి పిల్లలకు మంచితిండీ, మంచిగుడ్డలూ యెవీ, గాలికీధూళికి పెరగాలా? మూర్తీభవించిన బుద్ధవిగ్రహంలాగా కూచోటం గౌరవమా? నాసమర్థ వ్యర్థంగాకుండా పనిలో చేరాను మా అన్న యెంత గొప్పవాడు కాకపోతే యెంత ఇన్ఫ్లుయన్సు లేకపోతే నన్నీ వుద్యోగంలో పెట్టుతాడు, యేదీమీకు చాతగా లేదే. మంటపంలోకూచును యేన్షియంట్ సిక్స్ట్స్సు నేర్పుతున్నట్టు నటిస్తూ, ఖరిణలో అక్షింతలు దగ్గరగా పెట్టుకుని, దణ్ణంపెట్టిన వారి నెత్తిన రెండక్షింతలు వేసి రెండురాళ్లు లాగటం చేతనైందీ? పోసీకనీసం శ్రావణ పౌర్ణమినాడుగానీ, కార్తీకపౌర్ణమినాడుగానీ జంధ్యాలన్నా అమ్మి పదిరాళ్లు లాగగలిగారా? కూచునితింటే కొండలు కరుగుతాయి, మీఅన్న చేసిన నిర్వాకం వల్లగదూ యీపూరొచ్చాము యెవరినీ సంప్రదించకుండా భూములెట్లా అమ్మాడూ? నీకెవరిచ్చారాధికారమని అన్నను నిలేయలేకపోయారె? అడదాన్ని లొంగదీయటానికిగుండెలొచ్చాయా జాగర్త మరా అన్నాయన్సైనె నన్ను రక్షణశాఖలో పెడ్తానన్నాడు ప్రతీయెటా కడుపు పండించటం తప్పితే మీకేమీరాదు. అన్నాది.

అంతమాట వడినమొగుడిగుండె నీరైపోయింది చెరు ఖైంది హీరోయిన్ చెప్పింది నిజమే ఇంకేమీ చేయటం చేత కావటంలేదు బావమరిదింట్లో నేను చాలక, యేదోపని మీద తిరుగుతువ్నట్టు నటిస్తూనావాళ్లంతా గూడా పట్న మెచ్చి నప్పుడల్లా యీయింట్లోదిగుతున్నారు. ఇటి మిదబడి తింటు న్నారు. మొట్లామానేజ్ చేస్తున్నదో హీరోయిన్ నాకీదురభి మానంబాగా అడ్డువస్తున్నాది. అనిచింతించాడు మొగుడు.

తెల్ల అధికారి వాహనం మీదవోశూ రివల్యూషనరీ విసి రిన బాంబు తాకిపోయినట్టు, ముగుడు ఒక్కసారే వచ్చిన సివియర్‌హార్ట్‌యెటాక్‌కిలొంగి స్వర్గారోహణం చేశాడు,

సంతానంమైనర్లే ఇవ్వుడు నన్నుఅడ్డేగాడూ ఆపేవాడు లేడు. అనుకున్నాది హీరోయిన్,

ఫ్రీడమ్‌ఫైటర్స్ సంబంధాలు చూపించి యిద్దరాడపిల్ల లకు చదువులు పెళ్లిచేసి పంపేయి అని సాయంపట్టారు, చాలాసింపుల్‌గా సెరిమొనీస్ కానిచ్చింది, ఇంపీరియలిస్ట్స్ సేవలోవున్నవారే అల్లుళ్లు ఆడపిల్లలిద్దరూ తండ్రిపోలికక, యేమల్మెంటూ యిష్టపడరు వాళ్ళచదువేమోవాళ్లేమో. గాడిన బడిపోతామంటారు.

పెద్దకొడుకు సోషలిస్ట్‌సత్యం సోషల్‌వర్క్ చేసూకాసిని రాళ్లు కంట చూస్తున్నాడు. వేడినీళ్ళకు చన్నీళ్లుగా బాగానే వున్నదనుకున్నాది ఫైటర్ కాని కొడుకూ జీవిత పోరాటంలో పాల్గొన పోతున్నాడని వూహించలేక పోయింది.

అమ్మా! నేను కాశీపోతున్నాను. బెనారెస్ హిందూ యూనివర్శిటీలో అన్నిపరీక్షలూ ప్రైవేట్‌గా అప్పియరయే వీలున్నది. ఇప్పుడొక స్కీము వచ్చింది. వర్ణాంతరవివాహం చేసుకున్నా, వికలాంగులను చేసుకున్నా. మనో వైకల్యం వున్నవారిని చేసుకున్నా డబ్బూ ఉద్యోగం యిస్తారు సర్కారు వారు నువ్వు నీచేత్తోనైంది సంపాయిస్తూ, నిర్వహిస్తున్నా పిత్రార్జితం తరిగిపోయింది. ఇంకా కూనలున్నారు అన్నాడు అరిందాలాగా.

ఫైటర్‌కి స్కీము ఆనందమిచ్చింది. కాశీలో జరుగుతున్న ఫైటింగ్ దినపత్రికలో చదువుతూనే వున్నది శ్వేతజాతి వల్లనే కాక కాశీలో యిప్పుడు టి. బి. టైఫాయిడ్ న్యుమోనియా యెటాక్ చేస్తునాచయి. భారతీయులు హితులౌతున్నారు.

నాయనా! యిక్కడేయేదైనా చేద్దామని చూస్తున్నాను వెళ్ళవోకు అన్నది.

కాని కొడుకు వినలేదు, కొడుకూకూనో విధంగా ఫైటరే దారిద్ర్యంతో పోరాడు తున్నాడు.

అవి నన్నేంచేయగలమ్మా! నీచేతి చలవవల్ల యెలా తయారైనానో చూశావా? ఒక్కడినే వెళ్ళంలేదు. పంచపాండవులం వెళ్తునాచము ఖర్చులన్నీ నాస్నేహితులవే అని తల్లికి ధైర్యం చెప్పి వెన్ను చూపకుండా పరుగెత్తాడు ఫైటర్‌కొడుకు. తల్లియెదుట నిలబడి వున్న రెండోకొడుకు, నేనుగూడా అన్నవమ సరించదలచాను. అని పరుగు దీశాడు,

ఇటెన్యూగా వున్న ఖైదీ విడుదలైనట్టు స్వేచ్ఛావాయువులు పీల్చింది పైటర్. కాళ్ళకు యింకో రెండు శృంఖలాలు బరువుగావున్నాయి. వాటి సంగతి చూడాలనుకున్నది పైటర్ మువపటికన్న యింకొంచెం ఫ్రీడమ్ వచ్చింది ఎంతైనా తల్లి గదూ. ఆర్జనకు మార్గాలు చూసున్నది అంటే వీరముష్టి తేవాలి, మంచిప్లాన్ ఫూల్‌ప్రూఫ్ ది వేయాలి.

తమ్ముడి భార్య స్వరాజ్యం కాపరానికొచ్చింది.

ఇల్లు అమ్మేస్తున్నా వదినగారూ మీరు మరొక సోదరుని యిల్లు నేర్పుగా ఆక్రమిస్తే బావుంటుంది అని మొరటుగా చెప్పింది ఈయిల్లుకొనేవాడు, యీ పాతయిల్లు నేలమట్టం చేసి మేడ లేవదీస్తాడుట పైటర్‌కి మరదలు నవ్వు విషపునవ్వు లాగాతోచింది ఇదివస్తూనే మొగుడు ముక్కుకితాడు పోసిందే అనుకుని, ఆకైసిస్సే దోహదమివ్వగా వీరముష్టికి బయలు దేరింది.

పైటర్‌నిటాగా గుర్తించింది ఒకగురువు. ఫండ్స్ కలెక్ట్ చేయటం తర్ఫీదిచ్చింది బీట్‌పోలీసు, రాకపోకలసిగ్నల్స్ కొత్తబీట్ పోలీసుకి ట్రెయినింగిచ్చినట్లు. వెంటవుండే కొన్నాళ్ళు ట్రెయినింగ్ యిచ్చింది ట్రైనింగ్ అయిపోగానే ఫండ్స్ కలేక్షన్‌ని బయలు దేరింది.

పైటర్ ఫండ్స్ కలెక్ట్ చేయటంలో కొన్ని మెథడ్స్ నోట్ డౌన్ చేసుకున్నది మెదటిది, ఫండ్స్ రాలేదాకా విలవిలాడటం, చాలాకష్టదశలో వున్నట్టు అభినయించటం స్వంతఘోషతో

యెదుటివారి ప్రాణాలు తోడేయటం దానివల్లా రాలేకపోతే కనులెర్ర జేసి పెద్దగా అరవటం దూషించటం కించపరచటం నలుగురుండగా యాగీచేయటం చివరి పద్ధతి జుట్టు అందటం లేదని తెలుసుకుని కాళ్లుపట్టుకోటం కష్టమె యివన్నీ సమయాను కూలంగా వాడటం, రైఫిల్‌పట్టటం, నేరుస్తున్నట్టు ఫీలైంది

గలభా చేసే పద్ధతి అంతగా యూస్‌ఫుల్‌గా లేదు. అందు కని, తానే కొన్ని సామోపాయాలు పని బెట్టింది, పూజా విధానం, మంత్రోపదేశం, తంత్రం దీవిపాదోదకం యివ్వ టం తీర్థమివ్వటం, లాపాయింట్స్, మెలికవేయటం, మడత పేచీ, లాభమొస్తున్నదని నమ్మించటం.

మొత్తానికి ఫండ్స్ రాలేని సంతోషించేది.

జాతీయోద్యమం ఒక్కొసారిచప్పగా చల్లారేది.

సత్యాగ్రహం, సహాయనిరాకరణా, విదేశీవస్తు బహిష్కా రం పికెటింగ్ కొద్దిఫలితాలిచ్చేలి చంపారణ్ సత్యాగ్రహం రైతుల కోసం జరిగింది పంటపండించి యిచ్చేయటమై పోయాక, ఆభూమి మీద నీలిమందు పండించి యివ్వాలన్నారు దొరలు మేమేమీతినటానికి పండించుకోవద్దా అని రైతులు దేశనాయకుల సహకారం పొంది గెలిచారు

కాని చౌరీ చౌరా అల్లర్లు జరిగి హింసజరిగిందని అహింసా యుత విప్లవం భ్రష్టు అయిందనీ, ఉద్యమం ఆపించారు దాంతో చాలానిరుత్సాహపడ్డారు ప్రజలు అలాగే యీ ఫైటరూ హిమాలయజై సీఖూల్ చేసింది జాతీయపితే అలాచేశానని ఆత్మ కథలో పేర్కొన్నారు-

"ప్రమాదో ధీమతామపి" అనిసూక్తి

ఆ తప్పిద మెట్టి దనగా మొదటి కూతురుకి సీరియస్గని వార్త అందింది. వెళ్ళలేకపోయింది పైటర్ ఆకూతురే తన మొగుడి చేత ఫండ్స్ రావిస్తుంచెది సమయానికి పైటర్ పాద యాత్ర చేస్తూ దూరానవున్నది ఫండ్స్ రావటం లేదు.

వ్యాసభగవానుడంతటి వానికి, వోరోజు యెంత సేపు తిరి దినా మిట్ట మధ్యాన్నమైనా యెవరూ పిడికెరు భిక్ష పెట్టలేదుట కాశీలో.

అలాగే జరిగింది పైటర్కి కాళ్ళీడ్చుకుంటూ గూటికి చేరింది. గూట్లో నైదున్నది, కూతురు టపాకట్టేసిందిట కూతురి కోసమూ, డబ్బురాలలేదనీ రెండూ కలిపి పెద్ద పెట్టున శోకాలు పెట్టింది. శోకాలు యిరుగు పొరుగు నాకర్షించాయి. 'తప్పు నీదే యెప్పుడూ దేశంమీద పోతారదేంరోగం. ఇంటిపట్టునుండ లేవూ.? అని బుగ్గలు పొడిచారు, కాని సాయ మొచ్చారు, ఖర్చులు పెట్టు కుంటారుట పైకిశోకిస్తూ లోపల సంతోషిస్తూ వాళ్ళను వెంటబెట్టుకెళ్ళి అఅల్లుడినీ పిల్లలనీ ఆదరించి తెచ్చే సింది పైటర్, అల్లుని తల్లీ వచ్చింది తల్లిబతికుండగా భార్యకు అవరకర్మలు చేయరాదల్లుడు. మొదట తల్లికిచేసి మాతృఋణం తీర్చాలి, తర్వాతే యెవరికైనా, అదీ శాస్త్రం అందుకని కర్తవ్యం పెద్దమనుడిమీద వెసి, వాడికింకా ఒడుగుకాలేదు, అందుక చేయరాదు, మరొకమంచి బంధువు చేత కర్మలన్నీ యథావిధిగా జరిపించింది పైటర్,

బ్రిటన్స్కి పైటింగ్ స్పిరిట్ చావదుట. యెంతక్రైసిస్ వచ్చినా పోరాటం సలుపు తారట.

దేముడు హీరొయిన్‌కి యింకా అవకాశాలిచ్చి ఆమె ఫైటింగ్ స్పిరిట్ చావకుండా చూశాడు,

మరికొన్నాళ్ళకి టివృద్ధు వియ్యవరాలు దివికెగింది, అల్లుడు మాత్రాణం తీర్చుకున్నాడు. కాని యింకా సర్వీసుండగానే అల్లుడూ ప్రమాదంలో పోయాడు, స్కూటర్‌మీద స్నేహితుని వెనక కారియర్ మీదున్నాడు, సిటీబస్ తాకింది, ఇద్దరూ చెట్టాపట్టాలేసుకుని పోయారు, దాంతో ఫైటర్ పైటింగ్ స్పిరిట్ పుంజుకున్నది. చివరికొడుకు పెళ్లాం కాపరానికి వచ్చేసింది, దానికి అజమాయిషీ అప్పంగించింది, ఫ్రీడమ్ ఫైటర్.

అల్లుని జీవిత భీమా డబ్బు. ప్రావిడెంట్ ఫండ్, యింకా యెక్కడెక్కడ స్థిరాస్తి చరాస్తులున్నాయో యిక్వయరీ చేస్తూ సేకరిస్తుండగా, అల్లుని తమ్ముడు, యేకాకి విస్సంతలా అల్లునియింట్లో పొడూగ్గా చీల్చి అర్ధభాగమిస్తుందని పిటీషన్ పెట్టాడు. దాంతో. దండి సత్యాగ్రహంలాగా రియల్ పైటింగ్ జరిపింది. అల్లుడు తమ్ముడూ యెనాడో విడిపోయారు. అల్లుడే యిల్లుకట్టుకున్నాడు. ఇంటి పన్ను ఆయన పేరేవున్నది రెగ్యులర్‌గా కట్టాడు, అల్లుని తమ్ముడు భైరవమూర్తి అత్యాశకు పోయినాడని దస్తావేజులు చూసి, కుక్కాశ గుండాగితో తీర్చింది.

జాతి యోద్యమం నడుస్తుండగా పుండుండి నాయకులు అరెస్ట్‌కాబడి జైల్లో మగ్గుతూ, తమకుటుంబసభ్యుల్ని కోల్పోయె వారు, ఉద్యమంలో పాల్గొన్న వారిగతి అంతే,

ఫైటర్ రెండోసుతుడు. బక్కచిక్కి. నల్లబడి గుండు కొట్టించుకుని, సిలువమీదున్న క్రైస్తులాగా చిన్నబట్ట చుట్ట బెట్టుకుని ప్రత్యక్షమైనాడు.

ఫైటర్ నివ్వెరపోయింది,

అన్నయిడీ? నువ్వు వాడితో కట్టుకునే వెళ్లావుగా. ఇలా అయినావేం? అనడిగింది.

దేశవిభజన జరిగింది. నువ్వు దినపత్రిక చదవటం లేదేమో అల్లర్లు, హత్యలు, లూటీలు, దహనాలు, మానభంగాలు. జరిగాయి అన్నే మోదురంతాలలో చిక్కుకున్న మైనారిటీలను కాపాడంలో పాల్గొన్నాడు డిగ్రీ తెచ్చుకున్నాడు. ఉద్యోగము వరించింది అన్నను వర్ణాంతరవివాహము ఆశాడు. ఆ అమ్మాయికి కుసుంటూ ఒకటి యిచ్చాడు. సమాజంలో ఒకస్థానమూ యిచ్చాడు. ఉద్యోగమూ చూపాడు, మెచ్చి యిచ్చిన సౌఖ్యము అందింది ఫిజిక్స్ లెక్చరర్ !అయినాడు ఆమెను వెంటబెట్టుకుని రావాలని ప్రయత్నిస్తుండగా యీదురంతాలు మొదలైనాయి, అన్నకు చాలామంది ఫ్రెండ్సు యేర్పడ్డారు. పొంగి పోయాడు వారి సాహసానికి హద్దులేదు. అదొకమానియా అంటుకోగం కాల్పులో గుండు గుండెలోంచి దూసుకుపోయింది ఆ అమ్మాయిని వాళ్ల వాళ్లు తప్పించి తీసుకుపోయారు.

చిన్నదావ గోపికృష్ణ గూడా ఆదేమార్గంలో తూర్పు భాగంలో అసుపులు బాసాడు, నేనెలాగో వేషాలు మార్చి తప్పించుకుతిరుగుతూ, అన్నను కనిగా అంత్యక్రియలన్నీ యథావిధిగా చేశాను. సిక్కననుకుని ముస్లిమ్‌లు వెంటబడ్డారు

ముస్లిమ్‌లాగా మారి, గడ్డం మీసం పెంచి గుండు కొట్టించి, చెవులతమ్మెల రింగులు తీసేసి అమ్మేశాను కన్నాలు పూడ్పించాను. తూర్పువేపు వెళ్ళి వెతికి వెతికి అతి కష్టంమీంద గోపి బావనూ కనుగొని, అంత్యక్రియలూ అపరకర్మలూ చేశాను. తప్పించుకు రావటం కష్టమే అయింది తిండిలేదు రక్షణ అంత కంటే లేదు, నావెంట వచ్చినవాడెలాగో రొట్టె పాలూ సంపాయించి అందిస్తే ప్రాణాలతో వచ్చాను ఇహమనిద్దరం పోయి రెండోతోడబుట్టిన దాన్ని తేవాలి. చావుకబురు చల్లగా దాని చెవినవేయాలి. తప్పదు. కళ్ళుటపటపా ఆర్పుతూ చెప్పదలచిలది చెప్పాడు.

యెంత! ఫీడమ్ ఫైటరైనా తల్లిగదా గర్భశోకమిలా వుంటుందని డెమాన్‌స్ట్రేట్ చేసింది ఆజానుబాహువై దబ్బపండురంగులో వుండి, నిండు చంద్రునిలాగా ఆహ్లాదం కలిగించేవాడు మొదటి కొడుకు స్వాతంత్ర్య వుద్యమానికి బలైనాడు. నేడు రెండవ కూతురి రూపం మారిపోబోతున్నది.

లేచి కూచుని కళ్ళు కొంగుతోతుడుచుకున్నాది ఫైటర్ వీడికి ఆపరకర్మలు చేయటంలో వున్న ఆసక్తి ఆర్జనలో లేదు. వుండివుంటే యిలా పొగచూరిసట్లవుతాడా? అని విసుక్కున్నది.

దేవుడు దయామయుడై ఫైటింగ్ కంటిన్యూ చేయమని మరో అవకాశమిచ్చాడు అనుకున్నాది. కొడుకుని వెంటబెట్టుకుని సేచచ్ఛావాయువులు పీలుస్తూ బైటకొచ్చి వండివార్చటమనేదంత మెచ్చదగ్గదిగాదు. నాకున్న మేధస్సు వుపయోగించమనే యిలాంటి పరిస్థితి వచ్చింది. అనుకున్నది.

తీరా కూతురున్న వూరు వెళ్లి, దాని యింటికెళ్లి, గోపి కృష్ణ అన్న గడుసుపిండం, సూరిగాడు మొండిచేయి చూపాడు, తమ్ముడు చెప్పాడు మాటలు విని కలహించి వేరు వడ్డాడుట, దేశానికి స్వాతంత్ర్యం సంపాయించాలనే పేరుగల వ్యామోహానికి గురై నాడుట, ఆ వుద్యమం జూదంలాటిది తమ్ము డంతా పణంబెట్టి కోల్పోయి చేత కానీ లేని వాడై నాడట.

ఆహా! అన్నది ఫైటర్ చూస్కో సూరీ! అని ఫైటింగ్ మొదలెట్టింది మగవాడవైతే సవాల్ అన్నది, ఆ వూరి కరణం, మునసబులను జలగలాగా పట్టుకున్నది. పోర్జరీచేసి, సూరి పేదలభూములెట్లా ఆక్రమించింది కూపీలాగింది. దేశభక్తులను, దేశోద్ధారకులను, సంఘోద్ధారకులను ఆశ్రయించి మెప్పించింది స్త్రీయెడల జరిగిన అధర్మం చూపింది. దేశమాతదాస్యంలోకి వెళ్ళిపోయిందన్నది, న్యాయవాదుల వద్ద లబలబలాడింది. వంట చేసి పెడుతూ కేసు వివరించింది, అప్పుడు కుకిం యీ న్యాయం బాగుందా, తమ్ముడిచేత అన్నీ అమ్మించి అవ మానంగా తోచలేదు తన కోర్టు వ్యవహారాల కోసం కాజేశాడు సూరి. నా అల్లుడు గోపికృష్ణ భోళామనిషి భూములమ్మి అన్న చేతులో పోశాడు అని నమ్మించింది. అంతటితో ఆగక, సిఐడి, యస్‌బిఐ, సిబిఐల యిళ్లలో దూరి మంత్రాలు చదివి, తంత్రం వన్ని దీర్ఘరోగాలు కుదిర్చి వశీకరణ మంత్రం చదివి వశం చేసుకున్నది సూరి బండారం బైటబడితే ఫిఫ్టీ ఫిఫ్టీ అన్నది.

ఇలా సాక్ష్యాలు కట్టుదిట్టం చేసి పియం అల్లుడు ముందాత్రి కుంభకోణం బైటపెట్టినట్టె, సూరిసైజం బైటపెట్టింది, ఫైటర్. వాడి అరెస్ట్ కళ్ళ జూడాలి,

వాల్కెనోలాగా, అంతవరకు లోపల కుతకుతలాడుతున్న నేరాలన్నీ పైకి వచ్చి ప్రవచ్చి సూరి కాళ్లమీదికి లావా ప్రవహించింది పాదాలు కాలాయి, పరుగెత్తాడు, కాళ్లకింద చాపలేగేసినట్టు పడిపోయాడు సూరి. పత్రంలో యేమున్నదో చదవనీయకుండా తమ్ముడి చేత సంతకం పెట్టించాడు సూరి ఫ్రీడమ్ ఫైటర్ భార్య, స్వంతమరదలూ నగకట్టు యినపెట్టె లోది హూష్‌కాకి అని మాయంజేశాడు సూరి. గిరిజన స్త్రీని వంచించి దాని హత్యకు పాల్పడ్డాడు. నక్సలైట్లతో సంబంధ మున్నదని మరో అడివిమనిషిని అరెస్టు చేయించాడు ఫైటర్ ఛార్జ్‌షీట్ దాఖల్ చేయించింది.

తనకూతురు చేత దావా మొదలెట్టించింది సూరిగాడు అన్నివేపులా వస్తున్న సైన్యాన్నిచూసి త్రాహి త్రాహి అని, మరదలు కోసం కొద్దిభూమినీ దాని నగలనూ అర్పించి తప్పు లొప్పుకున్నాడు గానీ కటకటాల వెళ్లటం తప్పించుకోలేక పోయాడు.

ఆ వేడిలోనే ఫైటర్, అప్పటి రూలింగ్ పార్టీతో చేతులు కలిపి, ఫ్రీడమ్ ఫైటర్, భార్య అని తన కూతురుకి పెన్షన్ గూడా తెప్పించగలిగింది

దాని ఆస్తంతా యివ్వు సూరిగా! నిన్ను విడిపిస్తా అని జైలు పాలైన సూరిని చూసి శాంతి వచనాలు పలికింది.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, ఫైటర్ కొంత ఫ్రీడమ్ అనుభవించినా, తృప్తి లేదు, విశ్రాంతిలేదు. దేశ ప్రగతి కోసం ప్రణాళికలూ, ప్రాజెక్టులూ తయారుచేసి అమలు

చేస్తున్నారు నాయకులు. పైటర్ గూడా అటువంటి పనేచేస్తున్నది. ఇంటో యెవరికీ పైటింగ్‌స్పిరిట్ లేదు నిమ్మకి నీరెత్తినట్టుంటారు పైటర్ తన మేథస్సు మొక్కపోకుండా స్నేహితు రాళ్ళ, బంధువుల క్లిష్టపరిస్థితుల్ని టాకిల్ చేస్తూనే వున్నది, దానికి పైటింగ్ అవసరమే.

ఇల్లు అనేది జైలు వంట అనేది పీడ దేవుడు లేడా అనుకుంటుంతగా, దేవుడు పలికాడు మరో ఇంటరెస్టింగ్ సమస్య తెచ్చియిచ్చి వెళ్లాడు, అంతరంగంలో పొంగిపోయింది పైటర్ పైకి మాత్రం, చాలా చిక్కున బడినట్టు కళ్లార్పుతూ చేతులు కాలినట్టు చూసింది,

చివరి కూతురు, మాస్టర్ డిగ్రీ కొట్టబోతున్నది యెమ్మే పైనల్స్ దాని తరవాత ఐ యె యస్. ఇదేదో పెద్ద ఉద్యోగం వెలిగిస్తుందనీ, ఆర్జించినదంతా తన ఒళ్లో పోస్తుందనీ, హీరోయిన్ ఆశతో వుంటే, చదువాపేసి యింట్లోనే వున్నది.

పరీక్షరాయవూ: అన్నది పైటర్

చాలా సిగ్గుగా వున్నది రాళ్లురువ్వరూ: అని తలవంచుకున్నది కూతురు

నవ్వుతున్నదా యేడుస్తున్నదా అని చూసింది.

హీరోయిన్ కొన్నాళ్లు యోగా క్లాసెస్‌కి అటెండయింది. గడ్డురోజుల్ని నెట్టివేయటానికి యోగం బాగా సహాయ పడుతుంది కష్టసుఖాలూ, మానావమానాలు దేహికిగానీ ఆత్మకంటవు అని ధైర్యమిస్తుంది యోగం యోగదృష్టితో చూసింది పైటర్,

తానింటో లేనప్పుడు, ఫైటింగ్ ముమ్మరంగా వుండి వ్రంట్‌లో యాక్టివ్ సర్వీస్‌లో వున్నప్పుడు, యెవడో వచ్చి యీపిచ్చి మొద్దును బెల్లించి వంచించాడు అని గ్రహించింది

ఫైటర్‌కి పాపం వయసుమళ్లి ఓపిక తగ్గి పోతున్నాది. కష్టాలూ కుంగ దీశాయి. నేరస్థురాలు నిశ్చింతగానే ఉన్నా. ఫైటర్‌కి రవులుకు పోయింది ఇది గూడా తండ్రి పోలికే, వంచకుడూ ఘట్టివాడే దీటుకు దీటు. దీనికి తిండికి మాత్రం సరిపోయేది ముట్టచెపుతున్నాడు. ఉండ యిల్లూ, రక్షణా. డెలివరీ ఖర్చులూ, మందూమాకు వాటికేదీ ఫండ్? గడుసు పిండం గూడానా? అనుకున్నది. దీని వెనక ఫ్రీడమ్ ఫైటరున్నదని తెలియదేమో వంచకునికి.

కూతురు మధ్యాన్నం కునుకు తీస్తుండగా ఉత్తరం వచ్చింది, విప్పిచదివి మళ్లా అతికించి బల్లమీదుంచింది. అబోడి ఉత్తరం చదవటానికి యెస్సెల్సీ చాలు, నవ్వుకున్నది మంచి అవకాశం, జారవిడుచుకోరాదు. మెరికల్లాంటి మరో నలుగురు ఫైటర్స్‌ని పోగుచేసి, వెంటబెట్టుకుని వంచకుడి స్వంతవూరు, అతని బలగమున్నచోటికి వెళ్లింది వూరంతా ఓ కొలిక్కి తెచ్చింది ఓ అడ్వకేట్, ఓ హెడ్డు, ఓ రిటైర్డ్ మేజిస్ట్రేట్

వీడెవడు? అగ్రిజుడని పెత్తనమిస్తే పేనులాగా కొరికాడే, నా కూతురుకు రావాల్సిన నెలసరి బత్తెం బిగబట్టాడు, పేను సంపాదన వాడి రోగాలకీ శస్త్రచికిత్సలకే సరిపోదు, అందుకే అందరికీ సరిపోయేది ఆర్జించాలని నా అల్లుడు గల్ఫ్ దేశం

వెళ్ళాడు, వీడినడిగి ఎక్స్ట్రామనీ తెప్పించుకోమనీ తాను దూరాన వున్నాననీ వ్రాశాడు, ఇల్లు కట్టించమని మొత్తం జీతం వీడి పేర పంపుతున్నాడు, ఇల్లు లేస్తున్నదా? యెంతరకు లేచింది, వీడెంత స్వాహాచేస్తున్నా డగ్రజుడై, పంప వీలు లేదూ? అదెట్టి యిబ్బందీ వివరించాలి అని యాగీ చేసింది ఫైటర్.

బిక్కు బిక్కుమంటు వంచకుని అగ్రజుడు తలుపు ఓరగా దీసి తొంగి చూశాడు.

కంట పడగానే, హాస్పటల్‌కి పంపిస్తా నిన్ను అని తర్జనితో బెదిరించింది, కళ్ళు పెద్దవిచేసి ఉరిమింది, అచ్చం హిట్లరే.

ఈ ఫైటర్‌కి మఫియలతో మైత్రి వున్నదేమో! అన్నారు వెనుక దాగి ఉన్నవారు, బాగా తెగించగలదని సూచించారు, దాంతో అగ్రజుడు బైటికి రాకుండానే, నాకేం తెలియదు, నాకేమీ ఉత్తరాలందలేదు, ఇల్లేమో మొదలెట్టించాను, యెక్కడెక్కడి డబ్బూ చాలటం లేదా యింటికి అని వలవలా యేడ్చి తలుపులు మూసి లోపలికి పోయి మంచమెక్కాడు, తరుచూ యెక్కుతూనే ఉంటాడు, వాళ్ళ వాళ్ళు సీరియస్ అని అనుమానించి హాస్పటల్లో అడ్మిట్ చేశారు.

## 5

మొనేటరీ ప్రాబ్లమ్ టాకిల్ చేయగలిగింది ఫైటర్, ఇప్పుడు వంచకుడే చీకటిమాటునవచ్చి చూసిపోతూ స్వయంగా అందిస్తున్నాడు, అన్ని ఖర్చులకీ చాలు.

హమ్మయ్య! ఫండ్స్ కలెక్ట్ చేయలేక హతమారుతువ్నది అని నిశ్వసించింది ఫె టర్.

ఒక రాష్ట్రానికి అన్యాయం జరుగుతు. టే, ఆ : ష్ట్రీయులు భాషారాష్ట్ర విభజనకోసం ఫైటింగ్ మొదలెట్టారు, వారిలో ఓ ఘనుడు విడివడేదాకా ఆమరణ నిరాహార దీక్ష పట్టేశాడు.

మా రాష్ట్రం భాగ్యవంతమైనది, ఇతర రాష్ట్రాలవారు ఉద్యోగరీత్యా వచ్చి, మా రాష్ట్రాన్ని దోచుకు పోతున్నారు ఇక్కడే వినియోగించాలి, పరపాలనున్నప్పుడిట్టి దోపిడీ జరిగితే జాతీయోద్యమం మొదలైంది, మా రాష్ట్రాలనే ఉద్యోగాలలో భర్తీ చేయాలి అని పోరాటం మొదలెట్టారు.

అలా అయింది ఫైటర్ యింట్లో గూడా, కోడలు బిజినెస్ రన్‌చేయటం నేర్చి, దడ్డువంటి మొగుణ్ణి గుప్పెట్లో పెట్టుకుని వేరుకుంపటి పెట్టింది, జాతీయ సమైక్యత బీటలు వేసింది, గోపీ కృష్ణ భార్య, పైటర్ రెండో కూతురు అందరిమీదా దాష్టీకం చేయుసాగింది, తన సొమ్ము అంతా తినేస్తున్నారంటుంది, మరో కాపరం విడిపోయింది.

వయస్సు మళ్ళటం వల్ల పైటర్ మళ్ళా పొరపాటు చేసింది, సివిల్ వార్ నడచలేక, వంచకుడి పెళ్ళాన్ని దాని సంతునీ తీసికెళ్ళి వేరే వూళ్ళో వుంచి వచ్చింది కాని వేర్పుగా దాని దగ్గర్నుంచీ డబ్బు లాగుతూనే ఉన్నది, అల్లుడి కాంట్రాక్టు పొడిగించారు, బాగానే సంపాయిస్తున్నాడు, మోసం జరిగిందని కాంపెన్సేషన్ కింద మొత్తంగా లాగేయాలని పథకం వేస్తున్నది.

కృష్ణుడు అవతార పురుషుడు గాదు, లీలామానుష విగ్రహుడు, తనే అల్లరి చేసి యేడిపించి, తన అల్లరి చూసి తానే నవ్వుతాడు, కనబడకుండా నిలబడి పైటర్ నవ్వులో కాలేసిందని నవ్వాడు.

చెల్లెల్నీ పిల్లల్నీ చూసి పోవటానికి వస్తున్నట్టు నటిస్తు, రెండో కూతురూ తల్లితో వచ్చి పోతూ ఉండేది, పైటర్ నిశితంగానే చూసింది.

ఇదంతా తన ఎక్స్‌ప్రెస్లో జరుగుతున్నదని శలవు మీద వచ్చినప్పుడు వంచకుడు గ్రహించాడు, విభజించి పాలించు అన్నాడు తెల్లవాడు అదే అప్లై చేసి, బోయ్ ఫ్రెండైనాడు, పోనీ మొనేటరీ హెల్పు యిస్తున్నాడా అంటే లేదు, మోపబోతున్నాడా అంటే లేదు, దాంతో అందరి మధ్యా కోల్డ్‌వార్ మొదలైంది.

భాషా రాష్ట్ర విభజన జరిగింది.

సెంట్రల్ గవర్నమెంట్ వర్గాళికలతోనూ, ప్రాజెక్టులతోనూ, పాలసీలతోనూ సతమతమౌతున్నప్పుడు ఒక రాష్ట్ర సి యమ్, తననేమీ చెప్ప పట్టలేక పోతున్నారని తప్పించుకు తిరుగుతున్నట్టు, వంచకుడు పైటర్ లేకుండా చూసి, చల్లగా వచ్చి తన ఫామిలీని తీసుకుపోయినాడు

తన మిస్టేక్ పైటర్ తెలుసుకున్నది, తనదగ్గరే ఉండనిస్తే, డబ్బెక్కడ పెట్టి ఫామిలీని తీసికెళ్ళు అనే వీలుండేది.

## 6

రెండో కూతురు ఢిలాసాగా చేసిపెట్టే వారున్నారని తిరగటం చూసిన పైటర్‌కి విసుగేసింది.

దీన్ని కనిపెట్టుకు నుండటమేనా నాకు పనీ! ఒడ్డెక్కించి దాని ఆస్తి దానికి వచ్చేట్టు చేసినా విశ్వాసం లేదు, తండ్రి పోలిక, సుష్టుగా తిని తిరుగుతున్నది.

ఈ రెండో కుమార రత్నమేమో తల్లికీ, చెల్లెలికూ అండ దండగా వున్నట్టు లోకానికి చూపుతూ, నా ఫండ్సన్నీ ఖర్చు చేస్తున్నాడు, క్రెడిట్ లేదు, డెబిట్టే, నా స్వార్జితమైన యీ యిల్లూ అమ్మేయాలని చూస్తున్నాడు. 'ప్రజాశక్తి' అనే పబ్లికేషన్ డిమాండు చేస్తున్నది, చాలా పాతులు యింట్లోనే శిష్ట వేస్తున్నాయి అని బాధపడింది ఫైటర్.

చూపు మందగిస్తున్నది. అయినా ఫైటింగ్ స్పిరిట్ చావ లేదు, బ్రిటన్స్ గొవ్పవారు వారికి ఫైటింగ్ స్పిరిట్ చావదు, ఇల్లు అమ్మి ఆ డబ్బుతో మాయమౌతాడో, నన్ను చెట్టుకింద పెడతాడో నని అనుమానించి, ఇల్లు మంచి ధర పలికితే అమ్మే సింది ఫైటర్, మంచి తిండీ, మంచి బట్టా, పనివాళ్ళూ ఆ వైభవమన్నా చూడాలి.

చేతులో డబ్బు ఆడగానే కాలు దురదపెడ్తుంది ఫైటర్‌కి.

ఇపుడు వంచకుడు సిటీలో స్థిరపడి బిజినెస్ రన్ చేస్తు న్నాడు, డిపార్ట్‌మెంటల్ స్టోర్, ఉన్న కొద్ది బలమూ కూడదీసు కుని సిటీ వెళ్ళింది. మనవడిని వెంటబెట్టుకెళ్ళి కళకళలాడే డిపార్ట్‌మెంటల్ స్టోర్ చూసి, నాలుగు కౌంటర్స్ అన్నీ లభ్యే మౌతాయి, ఫాన్సీ, కిరాణా, కాస్మెటిక్స్, తినుబండారాలు, పాలపొట్లాలు.

ఈ స్టోర్స్ కనీసం మూడులక్షలన్నా చేస్తుంది, వీరంద రికీ జీతాలివ్వద్దూ, వాచ్‌మన్, పావ్‌కారన్ మెషీన్.

ఇంటికొచ్చి కలయతిరిగి చూస్తే అంతా మోడరన్ వద్ధ తుల మీద నాలుగు బెడ్‌రూమ్స్ యిల్లు, పూలతోట కొబ్బరిచెట్లు, నిమ్మ అరటి.

మర్యాదలూ పొందింది, మంచిగా వుంది తన కోరిక నెర వేర్చుకోవాలనుకున్నది, సామమే ఉపయోగించింది.

అన్న గూడా బిజినెస్ నడుపుతున్నాడు, కాని అక్క డేమో కలిసిరావటం లేదు, ఈ సిటీలో అయితే బాగా లాభి స్తుంది, మీ స్టోర్‌లోనే కొంతభాగం యిచ్చినా సరే, మెయిన్ రోడ్డుమీద మరో కొట్టు యిప్పించినా సరే. అన్నేమో ఆ యిల్లు చాలా తక్కువ ధరకు అమ్మేయాలని చూస్తున్నాడు, రిపేర్లుకి చాలా అవుతున్నది, నువ్వు కొనుక్కో నేను మంచి ధరకి అమ్ముతాను, మళ్ళా మీరిద్దరూ దాన్ని బాగుచేయించి మంచి ధరకు అమ్మేసుకోవచ్చు అని బిజినెస్ మాట్లాడింది.

కూతురు నవ్వింది.

నవ్వుతావెందుకూ? అనడిగింది మర్యాదగా.

అక్కడి ఆదాయం అక్కడ సరిపోతుంది, ఇక్క డాదా యం యిక్కడ సరిపోతుంది, అక్కకు ఐవేజు వస్తుంది, ఇక్క డుంటే ఆమె ఐవేజుకోసం చాలా దూరం తిరగాల్సి వస్తుంది, అప్పుడూ చాలదు అని నవ్వింది.

కొనటానికి డబ్బు లేదంటున్నారా, ఇల్లూ బిజినెస్‌చూస్తే

యిరవై లక్షలవుతాయనచ్చు, అప్పుడే ఫైటింగ్ స్పిరిట్ పైకి తన్నుసాగింది ఫైటర్‌కి.

అనటం లేదు, నేనేదో సంఘ విరుద్ధమైన పనిచేసి అప్రతిష్ఠ తెచ్చానని పితాధిపతిలాగా తీర్మానించావు, ఆ స్పిరిట్ అలాగే వున్నదని నవ్వు వచ్చింది, నీవు ఫండ్స్ యెలా కలెక్ట్ చేసేదానివో ఫండ్స్ యిచ్చినవారు చెప్పారు. కాంపెన్‌సేషన్ కింద పెద్ద పనే కల్పించావు అన్నది.

ఇది బాగా తెలివిమీరిందే అనుకున్నాది, ప్రయోజకుడైన వంచకునే కదిలించింది ఫైటర్.

అల్లుడు తీయగా నవ్వాడు, వంచకుడనని ప్రావగాండా చేసి, యిప్పుడేమో బిజినెస్ మాట్లాడుతున్నది అనుకుని సౌమ్యం గానే జవాబిచ్చాడు.

నా వ్యాపారంమీద మీరూహించేంత లాభాలేమీ రావటం లేదు, అప్పుతెచ్చి పెట్టుబడి పెట్టాను, అప్పుతీర్చాలి అన్నాడు.

శూర్పణఖ కాసేపు రాముని వైపూ, కాసేపు లక్ష్మణుని వైపూ తిరిగినట్టు, కూతురు అల్లుని మధ్య తిరిగింది, ఫైటింగ్ స్పిరిట్ ఫౌంటెన్‌లాగా పైకి తన్నింది.

యేదో సాయపడతారని ఖర్చులకి వెరవక వచ్చాను, మీరు సాయపడకపోతే మరెవరూ లేరా, నేనే సిటీవచ్చి తీరుతాను, ఛార్జీలు పారేయండి, పోవాలి అని కసిరి, దూపించి, కనులెర్రజేసి, పెద్దగా అరిచి, ఛార్జెస్ లాగి వెళ్ళిపోయింది.

7

ఫైటర్‌కి శుక్లాలేర్పడినా స్పిరిట్ అలాగే వున్నది, కొడుకుని రమ్మని యాత్రలు చేసింది, కంటి ఆపరేషన్, తన కర్మలకు సరిపోయే డబ్బు మిగిలి వుండేట్టు చేయగలిగింది.

రెండో కూతురు స్వగ్రామం వెళ్ళింది, రాలేదు, దత్తు చేసుకున్నదని వార్త, ప్రకాశం జిల్లా, శ్రీకాకుళం జిల్లాలా వేరు పడిందనుకున్నది.

ఫైటింగ్ స్పిరిట్‌లేని, అర్జన చాతకానివాడు ఫైటర్ని అంటిపెట్టుకునున్నాడు, అపర కర్మలలో ఆసక్తి వున్నవాని గతి అంతే, నేనే గొప్పదాన్ని, నా ఫ్రీడమ్ కోసం పోరాడుతూనే ఉన్నాను, నా జీవితమే నా దేశము, స్వాతంత్రోద్యమంలో చాలామంది నేలకొరిగారు అనుకుంటూ పదవపడిలో సగంపైగా జీవించు అసువులు వదిలేసింది ఫైటర్.

— () —